క్లుప్తంగా

ఈఎంటీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి : ఈఎంఆర్‌ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108లో ఈఎంటీ పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు 13 న భువనగిరి పట్టణంలో జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని 108 కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాలతో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాల కోసం సెల్ నంబర్ 9948538540, 80008935522ను సంప్రదించాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట: తెలంగాణ ఆల్ సిటిజన్స్ అసోసియేషన్ (టీఏఎస్‌సీఏ) యాదగిరిగుట్ట మండల నూతన కార్యవర్గాన్ని గురువారం సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ సమక్షంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శిగా రాగి సహదేవ్, సంయుక్త కార్యదర్శిగా కోల ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

12న సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్ : ఈ నెల 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సందీప్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సకాలంలో హాజరుకావాలని కోరారు.

కరపత్రం ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 11న వలిగొండలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మహాసభ కరపత్రాన్ని గురువారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి, ఊదరి వెంకటేష్, శ్రావణ్‌కుమార్, శంకర్, శ్రావణ్, రామలింగం పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా ఆరీఫ్

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన ఎండీ. ఆరీఫ్ నియమితులయ్యారు. మైనార్టీ సెల్ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ఎస్‌కె.జాని బాబు గురువారం నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో చెరుకు లింగస్వామి, పార శ్యామ్, ఆవుల ఏసుదాసు, రియాజ్, అన్వర్, కె.లింగస్వామి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన పలువురు నాయకులు గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, ఊర రాజు, రేవెల్లి జాషువా, మహేష్, పర్వతం యాదగిరి, నరసింహ, రేవెల్లి మత్స్యగిరి, కిష్టయ్య, లింగస్వామి, సామేల్, స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : ఈ నెల 10న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్‌రావు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్ గురువారం ఒక ప్రకటలో తెలిపారు. లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న సివిల్, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, బ్యాంక్, బీఎస్‌ఎన్‌ఎల్ ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలి



యూటీఎఫ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

భువనగిరి : ఉపాధ్యాయులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బంజారాహిల్స్‌లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయ నూతన భవన నిర్మాణానికి వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. టీఎస్ యూటీఎఫ్ భవనాలు సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, జిల్లా కమిటి అధ్యక్షుడు దామోదర్, కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య,జిల్లా కార్యదర్శులు సైదులు, ముత్యాలు, శ్రీనివాస్, రవికుమార్, మమత పలువురు యూటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బీబీనగర్: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రావిపహాడ్ తండాలో ఈదురుగాలులు, వర్షంతో ధ్వంసమైన ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకార్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, రైతు సమితి మండల కోర్డినేటర్ జైపాల్‌రెడ్డి, సర్పంచ్ సత్తిరెడ్డి, ఎంపీటీసీ సత్యమణి, నాయకులు దేవేంధర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా చెరువుల పండుగ

- కట్టమైసమ్మకు పూజలు నిర్వహించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు
- బోనాలు, బతుకమ్మల ప్రదర్శన.. సహపంక్తి భోజనాలు



భూదాన్‌పోచంపల్లి : బోనాలు, బతుకమ్మలు తీసుకుని వస్తున్న మహిళలు



మోత్కూరు : బోనాలు, బతుకమ్మలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



వలిగొండ : చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి



మోటకొండూరు : కొండాపురంలో..



రామన్నపేట: బోగారంలో కట్టమైసమ్మకు బోనం సమర్పిస్తున్న నాయకులు, అధికారులు

భువనగిరి : మండలంలోని కూనూరు, అనాజీపురం గ్రామాల్లో చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ మురళి, ఉప సర్పంచ్ శ్రీను, ఎంపీటీసీ పాశం శివానంద్, బీఆర్‌ఎస్ గ్రా మశాఖ అధ్యక్షుడు పాశం మహేష్, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, సర్పంచ్ ఎదునూరి ప్రేమలత, ఎంపీటీసీ జి కల్పన,ఉప సర్పంచ్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని నల్ల చెరువు వద్ద గురువారం చెరువుల పండగను నిర్వహించారు. గంగమ్మ తల్లికి పూజలు చేసి, కట్ట మైసమ్మకు బోనం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, వైస్ చైర్మన్ మెడబోయిన కాటమరాజు, కౌన్సిలర్ బూడిద సురేందర్, కమిషనర్ బాలకృష్ణ, మేనేజర్ నరేష్ రెడ్డి, కిరణ్‌బాబు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలవ్యాప్తంగా గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాలు, బతుకమ్మలతో ర్యాలీగా చెరువుల వద్దకు వెళ్లి కట్టమైసమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో నీటిపారుదల శాఖ ఈఈ మనోహర్, డీఈ రాజవర్ధన్‌రెడ్డి, ఏఈ దీపారాజేశ్వరి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చెరువుల పండుగను నిర్వహించారు. డప్పుచప్పుళ్లతో బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి కట్టమైసమ్మకు నైవేద్యం సమర్పించారు. వేడుకల్లో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీరాజ్, అంతటి పద్మారమేష్, ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నర్సింహారెడ్డి, రేఖ యాదయ్య, కడమంచి సంధ్య, పోలబోయిన అండాలు, లక్ష్మమ్మ, ఎంపీటీసీలు రమేష్, మహేందర్‌రెడ్డి, హర్షిని పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలవ్యాప్తంగా చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. కట్టమైసమ్మకు మహిళలు బోనాలు సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో డీఏఓ అనురాధ, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ సలీం, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, సర్పంచ్‌లు, లావణ్యనర్సింహులు, లక్ష్మీప్రసాద్‌రెడ్డి, నవ్యశోభన్‌బాబు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐబీ డీఈ ఎం. సునీల్ ప్రసాద్, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, రైతు సమితి కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, తహసీల్దార్ ఎం. జయమ్మ, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఎంపీడీఓ పద్మావతి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, లగ్గాని రమేష్ గౌడ్, నాయిని నర్సింహరెడ్డి, కోల సత్తయ్య, దుంప వెంకటమ్మ, సామ వరలక్ష్మి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని జానకమ్మ చెరువు, అల్లందేవిచెరువు గ్రామంలో అంకిరెడ్డి చెరువు వద్ద చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధిలు డప్పు సప్పులతో గ్రామంలో నుంచి చెరువు కట్టమీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యసుశీలరవీందర్‌నాయక్, సర్పంచ్‌లు ఇమ్మడి మల్లప్ప, పోగుల ఆంజనేయులు, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, నాంసాని సత్యనారాయణ ప్రభాకర్‌రెడ్డి, రాంమోహన్‌శర్మ, వాణిపరమేష్, ఎంపీటీసీ గిద్దె కరణాకర్, మోహన్‌బాబునాయక్, వైస్‌ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, డీపీఓ సునంద, ఎంపీడీఓ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని బీబీనగర్, రాయరావుపేట, రహీమ్‌ఖాన్‌గూడెం, మక్తా అనంతారం, వెంకిర్యాల, రాఘవాపురం, భట్టుగూడెం, గూడూరు, జైనపల్లి, బ్రహ్మణపల్లి తదితర గ్రామాల్లో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు, బతుకమ్మలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు వెళ్లి కట్టమైసమ్మకు పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి సర్పంచ్‌లు భాగ్యలక్ష్మీశ్రీనివాస్, రవికుమార్, సంతోషరమేష్, ఎంపీటీసీలు బాలచందర్, స్వప్నరాజశేఖర్ పాల్గొన్నారు.

రాజాపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బొందుగుల, కుర్రారం, బసంతపురం, చల్లూరు గ్రామాల్లో గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టమైసమ్మ దేవతకు బోనాలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కొండాపురం, నాంచారిపేట, కదిరేణిగూడెం, అమ్మనబోలు గ్రామాల్లో గురువారం ఊరూర చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిరా, జెడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ వీరస్వామి, సర్పంచ్ కొప్పుల మమత శ్రీనివాస్, వినోద, పాండు పాల్గొన్నారు.

గుండాల : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఊరూరా చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ బొంగు శ్రీశైలం, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద మత్స్యశాఖ, ఇరిగేషన్, మున్సిపల్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కట్టమైసమ్మతల్లికి బోనాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, తహసీల్దార్ వీరాభాయి, ఎంపీడీఓ బాలశంకర్, మున్సిపల్‌కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, చిల్వేరు బాలనర్సింహ, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, గుండు మధు, సామల మల్లారెడ్డి, మోటిరజిత రాజు, దేవరాయ కుమార్, నుస్రత్‌షరీఫ్, రావుల శ్రీను, ఇరిగేషన్ డీఈఈ అభిషేక్, సాయి, మైతిలి, ఏఈఈ సుమాంజలి, మమత, స్వప్న, లింగస్వామి, ధనలక్ష్మి, రంజిత్, సహదేవ్, శెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా గురువారం చెరువుల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ కవిత, ఎంపీపీ సుధీర్ రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, ఎంపీడీవో సరిత, తహసీల్దార్ పద్మ సుందరి,ఎంపీఓ మాలిని, ఏఈ రామరాజు, సర్పంచ్‌లు మేడబోయిన గణేష్, మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ అరుణ ఆనంద్, కుర్మిండ్ల దామోదర్ గౌడ్, మోకు మధుసూదన్ రెడ్డి, రాంపల్లి మహేష్‌గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సుర్వి గోవింద్ గౌడ్,బీరప్ప,రమాదేవి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తెంలగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ని చెరువుల వద్ద గురువారం చెరువుల పండుగను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ దశరథ నాయక్ , సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన చెరువుల పండగ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అదేవిధంగా మండలంలోని మొగిలిపాకలో ముద్దసాని కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో చెరువు పండుగను నిర్వహించారు. ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి, లలిత శ్రీనివాస్,నర్సింహ, విష్ణుచారి పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : బోనాలు, బతుకమ్మలతో వస్తున్న మహిళలు



చౌటుప్పల్ : దేవలమ్మనాగారంలో ..



ఆత్మకూరు(ఎం) : వీరుల చెరువులో పూజలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



తుర్కపల్లి : వాసాలమర్రిలో ..

మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సాగు నీరందిస్తా

– ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పక్కన కలెక్టర్, జెడ్పీ చైర్మన్

మోత్కూరు : కాళేశ్వరం, గోదావరి జలాలతో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సాగు నీరందిస్తానని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం రాత్రి మోత్కూరు మున్సిపల్, మండల స్థాయిలో చెరువుల పండుగ కార్యక్రమాన్ని స్థానిక పెద్ద చెరువు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు బునాదిగాని, ధర్మారం కాల్వలను పూరి చేయించి గోదావరి జలాలను అందించాలని సీఎం కేసీఆర్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా ప్రతి కార్యక్రమాలను ఎమ్మెల్యే విజయవంతంగా చేస్తారన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 421 గ్రామ పంచాయతీలకు గాను 350 చెరువుల వద్ద చెరువుల పండుగ నిర్వహించామన్నారు. మిషన్ కాకతీయ, చెక్ డ్యాంల ద్వారా రెట్టింపు పంట దిగుబడి సాధ్య పడిందన్నారు. రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష పాత్ర కోసమే విపక్షాలు అభివృద్ధి అంగీకరించడం లేదన్నారు. అంతకుముందు బతుకమ్మలు, బోనాలు, డప్పు చప్పుళ్లతో ప్రదర్శనగా చెరువు కట్ట వద్దకు చేరారు. బతుకమ్మ, కోలాట బృందాలకు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రూ.10 వేల బహుమతి అందజేశారు. ఐబీ శాఖ డీఈఈ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కె.శ్రీనివాస్‌రెడ్డి, ఐబీఈఈ విజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహ రెడ్డి, జెడ్పీటీసీ గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కె.అశోక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల ప్రత్యేక అధికారులు యాదయ్య, వి.కృష్ణ, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మున్సిపల్, మండల పరిషత్ వైస్ చైర్మన్లు వెంకటయ్య, లక్ష్మి, ఐబీ ఏఈ చంద్రశేఖర్, కాసోజు శంకరమ్మ పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ప్రారంభం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారి వెంట టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి మంజూరైన రూ.2 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను గురువారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

మండలంలోని ముశిపట్ల గ్రామంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి గుట్ట పైన జరుగుతున్న ముత్యాలమ్మ, రేణుక ఎల్లమ్మ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, పైళ్ల దయాకర్‌రెడ్డి, మెరుగు యాదగిరి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



రామన్నపేట : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం యంత్రస్థాపన, అయ్యప్పస్వామి, గణపతి, సుబ్రమణ్యస్వామి, ధ్వజస్తంబ ప్రతిష్ఠాపన ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ప్రతిష్టాచార్యులు దేవగిరి సంతోష్‌శర్మ, శ్యాంశర్మ, మఠం శశిధర్ పంతుళ్ల ఆధ్వర్యంలో పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బైరబోయిన లక్ష్మన్, అధ్యక్షుడు కాలేరు వీరేష్, గురుస్వాములు జాల శేఖర్ రెడ్డి, జెల్ల వెంకటేశం, ముస్కు బాబు, కామిశెట్టి శేఖర్, మోటె గోపాల్, లవనం ఉపేందర్, కడారి మల్లేష్, బింగి సైదులు, బాకూరి శివకుమార్, చిందం విజయ్, బచ్చ బాలరాజు, చెన్నోజు బాబు, గంగాపురం ప్రవీన్ పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న ప్రముఖులు..

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీఎమ్మెల్యే వేముల వీరేశం, టీపీసీసీ నాయకుడు దైద రవీందర్ వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారివెంట ఎంపీపీలు కన్నెబోయిన జ్యోతీబలరాం, సూదిని నరేందర్‌రెడ్డి, నల్లగొండ గ్రంథాలయచైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాజీఎంపీపీ దయాకర్, సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పోతరాజు సాయి,సాల్వేరు రోజాలింగం, ఆకవరపు మధుబాబు, మిర్యాల మల్లేశం, జాడ సంతోష్, బాలగోని శివ, బడుగు రఘు, లవనం రాధిక, గంగాపురం యాదయ్య, ఎండీ అక్రం, మోటె రమేష్, వైద్యం సాయి పాల్గొన్నారు.

వెల్లంకిలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పురోహితులు చిన్నపాక స్వామి ఆధ్వర్యంలో యంత్రస్థాపన చేశారు. మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ నాయకులు వేదాసు శ్రీధర్, బీఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేడుకల్లో సర్పంచ్ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మమ్మ, మ హేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అనసూయ, సత్తిరె డ్డి, స్వప్న రవిందర్, శేఖర్‌గౌడ్, బాబురావు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మహ్మదాబాద్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ, పోతరాజుల నూతన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య యాదవ్ వేర్వేరుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ముశిపట్లలో..

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా గురువారం రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, బుంగపట్ల యాకయ్య, రంగారెడ్డి, అంజయ్య, వెంకన్న, శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, రాజాలు, నాగయ్య, బాబర్, కిరణ్, సాయికుమార్, రవి, సంతోష్, రాహుల్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, పీపుల్స్ మానిటరింగ్ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగ శివలింగం, బికేఎంయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాని పరిరక్షించాలని డిమాండ్‌చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్‌డీవో నాగిరెడ్డికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, బట్టు రామచంద్రయ్య, రాజేష్ , భాగ్య, రాచకొండ రాములమ్మ, సైదులు, పౌల్, అంజయ్య, సల్లూరి కుమార్, స్వామి, చొక్కాకు మారి, భిక్షపతి, మాణిక్యం, యాదయ్య, దొడ్డి భిక్షపతి, యాదగిరి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



గుండాల : బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ వి. శ్రీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలను, యునిఫాంతో పాటు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ కె. సత్తయ్య, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వి. సోమయ్య, ధనమ్మ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి శ్రీధర్ అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని డి. రేపాక ఉన్నత , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, వీరేశం, రామయ్య, లక్ష్మి, రజని పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

గుండాల : బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈఓ శ్రీధర్ అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మన ఊరు–మన బడి కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులకు అవసరమయ్యే ఎన్నో వసతులను కల్పించిందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్, ఎస్ఎంసీ చైర్మన్ ఎం.డి.అబ్బాస్, ఉపాధ్యాయులు హరిత, శ్రీనివాసులు, సీఆర్‌పీ లింగయ్య పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఉపాధ్యాయురాలు హేమలత అన్నారు. గురువారం మండలంలోని సుంకిశాల, దాసిరెడ్డిగూడెంలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీలావతి వెంకటేశ్వర్లు, స్వామి, అరుంధతి, శ్రీనివాస్, వై వి ఎం రెడ్డి, వరమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఆర్థికసాయం అందించాలి

మోత్కూరు : చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. చేనేత కుల వృత్తిదారులను ఆర్థికసాయం అందించే జాబితాలో చేర్చక పోవడం అన్యాయమన్నారు. ఆయన వెంట చేనేత కార్మిక సంఘం నాయకులు వంగరి రాములు, పసునూరి నారాయణ పలువురు నాయకులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పథకంలో చేనేత వృత్తిని చేర్చాలని తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట పద్మశాల సంఘం నాయకులు పోచం భిక్షపతి, నోముల యాదగిరి, సుల్తాన్ పురుషోత్తం, ఎలగందుల మహేష్, రచ్చ గోవర్ధన్, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, గుర్రం అంబదాసు, రచ్చ భిక్షపతి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన దంతూరి వెంకటేష్ తల్లి అనసూయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వెంకటేష్ బాల్యమిత్రులు గురువారం రూ.20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరపు సిద్దులు, పంతం కృష్ణ, ప్రదీప్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకలో బుధవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి ఇంటి పైకప్పు కూలిపోయిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రేపాక ప్రదీప్ రెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి తుమ్మల వెంకట్ రెడ్డి నోముల మల్లేశం ఎమ్మె లింగ స్వామి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం సతి రెడ్డి, గరిసె రవి, బోళ్ల శ్రీనివాస్ , పలుసం సతీష్ , కొకల కిష్టయ్య, బంతిని సహదేవ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సబ్ పోస్టాఫీస్‌ను తరలించొద్దు

భువనగిరి : పట్టణంలోని 30వ వార్డు పరిధిలో గల పహడీనగర్‌లో ఉన్న సబ్ పోస్టాఫీస్‌ను తరలించొద్దని మాజీ కౌన్సిలర్ ఎండీ లయిక్ అహ్మద్ అన్నారు. గురువారం వార్డులో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పోస్టాఫీస్‌ను తరలించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సయ్యద్ అహ్మద్, సల్మాన్‌ఖాన్, సిరాజ్, నయిం, పహీం, అజీమ్‌ఖాన్,హబీబ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్‌లో శ్రీశంభులింగేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర గుప్తా, సర్పంచ్ కోల సత్తయ్య, దేవాలయ కమిటి అధ్యక్షుడు మురారిశెట్టి సురేష్, ఉప సర్పంచ్ చిరబోయిన స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ బొడిగె వెంకటయ్య, కందడి అనంతరెడ్డి, కట్టికోల హన్మంతు గౌడ్, నారాయణ, శ్రీరాముల బుషి, గణేష్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

వలిగొండ : కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేశారు. రైతులను మిల్లుల యజమానులు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్వామి , భిక్షపతి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

కొల్లుల మల్లేశం వర్ధంతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని హనుమాన్ వాడలో కొల్పుల మల్లేశం వర్ధంతిని గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , కొలుపుల వివేకానంద, ఎల్లయ్య, బర్ల వెంకటేష్, వడ్డే కృష్ణ, పల్లెర్ల గంగయ్య, నరసింహ, విజయకుమార్, అజయ్ సింగ్, ముత్యాలు, హనుమంతు, భాగ్య పాల్గొన్నారు.